యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
"Registered" VSP / 142 / 2018 - 2020


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి Vol 13 | సంచిక No 10 | 2019 జనవరి January 1-15 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5

CHRISTAVANAADU REGD.NEWS PAPER TELUGU FORTNIGHTLY
PUBLISHED FROM VISAKHAPATNAM ఎడిటర్ : వై.కనకరాజు 7981542666

CHRISTAVANAADU, Post Box No. : 2, Old Dairyfarm(Po), Adarsh Nagar, Visakhapatnam - 530 040.



## జనాధిపతి

దైవ సృష్టిలో మనుషులే ప్రత్యేకులు. అందుక్కారణం వారు దేవుని పిల్లలు. కోట్లాది జీవరాశుల సమ్మేళనమే సృష్టి. దేని ప్రత్యేకత దానిదే. ఒకదానికొకటి పొంతన లేనట్లే కన్పిస్తుంటాయి గాని అన్నీ కలిసి జీవిస్తాయి. ఒకదాన్నొకటి కరచుకొని భక్షిస్తుంటాయి. కాని సృష్టిలో వాటి ఉనికికి ఏ ఢోకాలేదు. వాటికేదైనా అపకారం సంభవించి సృష్టిలో ఏకంగా అవి లేకుండానే పోవలసివస్తే అది నరుల వల్లనే అవాలి గాని వాటంతటవే నశించిపోవు. దేవుడు సర్వోన్నతుడు, మహోన్నతుడు. 2లో



## బోధకులు 'హల్లెలూయ' అంటే ఏమౌతుంది! పి.జె.స్టీఫెన్ పాల్ విచిత్రమైన బోధ!

ఏంటాబోధ అనుకుంటున్నారా? అయితే మీరు కాస్త ఓపిక పట్టాల్సిందే! వీలునుబట్టి మార్చి నెలలోపునే ఆ వివరణ అందించేందుకు ప్రయత్నిస్తాం.

## సంఘాలు, స్త్రీల కూటములు, ఆధ్యాత్మిక సభల్లో శ్రీమతి ఆశాజాన్ ప్రసంగాలు!



విజయనగరం :

విజయనగరం ఎస్ఎంబి చర్చ్ సెక్రటరీ 'సంఘ మిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ శ్రీమతి ఆశాజాన్ అనేక జిల్లాల్లో ప్రసంగాలు చేస్తున్నారు. అందుకు వేదికలుగా సంఘాలు, స్త్రీల కూటములు, ఆధ్యాత్మిక సభలూ ఉన్నాయి. అవసరమున్నవారు ఎవరొచ్చి సంప్రదించినా శ్రీమతి ఆశాజాన్ ఆ యా ప్రాంతాలకు వెళ్తూ.. తమ బోధలందిస్తున్నారు.

విశాఖపట్నం

## కల్వరి బాప్టిస్ట్ చర్చ్ 70 సంవత్సరాల వేడుక

4లో

### విశాఖలో 2019 జనవరి 14 నుంచి 17 వరకు

# ఉజ్జీవం సువార్త స్వస్థత సభలు!





పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారోన్ ముఖ్య ప్రసంగీకులుగా విశాఖలో ఉజ్జీవం సువార్త సభలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆ యా వివరాలు తెలుపుటకై విశాఖ సేవకులతో రాక్‌డేల్ లేఅవుట్‌లోనున్న ఓ హొటల్‌లో గెట్‌టుగెదర్ నిర్వహించారు. సెయింట్ లూక్స్ విద్యాసంస్థల అధినేత ప్రీతం లూక్ ఆతిధ్యమిచ్చారు. ఈ మీటింగ్‌ను పెట్టడానికి గల కారణాలను, ఆ తర్వాత జరిగే పరిణామాల నేపధ్యం ఎలా ఉంటుందని తాము భావిస్తున్నామో సవివరంగా తెలిపారు స్థానిక బ్రదరన్ చర్చ్ వ్యవస్థాపకులు రెవ.డా.సుధీర్ కుమార్. **(ఇందుకు సంబంధించిన ముందస్తు ప్రకటన 5లో)**



## క్రమం తప్పని.. కిరణ్ కృష్ణ వారి క్రిస్మస్ పండుగ!

వివరాలు 8లో

విశాఖపట్నం

## బొమ్మన మై బొటిక్!

దశాబ్దాల క్రితం ఆసియాలోనే అతిపెద్ద వస్త్రాలయమంటూ విశాఖలో ప్రారంభించబడిన బొమ్మన బ్రదర్స్ వస్త్రలోకంలో ఎన్నో సంచలనాలకు వేదికైంది. మరెందరికో బాటలు వేసింది. ప్రస్తుత కాలమాన పరిస్థితులనుబట్టి బొమ్మన బ్రదర్స్ పేరును 'బొమ్మన మై బొటిక్'గా యాజమాన్యం మార్చింది. సరికొత్త లుక్‌తో ఇంటిల్లపాదినీ ఆకర్షించే సరికొత్త వస్త్రశ్రేణితో ఆహ్వానం పలుకుతోంది 'బొమ్మన మై బొటిక్'.




విశాఖపట్నం

## క్రైస్తవుల స్మశానానికి.. దారేది?!

5లో



ఏదైనా వశం చేసుకోవడం కాదు.. వశవర్తులు కావడం నేర్చుకోవాలి.

- చాగంటి కోటేశ్వరరావు



పాడు మనసు పోవాలి.. మారుమనసు రావాలి! క్రిస్మస్ కంటే.. సండేయే నాకు పండగ అనుకోవాలి

- డా.పి.ఐజక్, హైద్రాబాద్



సమాజ బాధ్యత కంటే ముఖ్యమైనది వ్యక్తిగత బాధ్యత.. మనం బాగుంటే దేశం బాగుంటుంది.

- పవన్ కళ్యాణ్,
'గంగతో రాంబాబు' చిత్రంలో

### భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు

## ఆలీవర్ రాయి కి మాతృవియోగం!



విశాఖపట్నం

ప్రముఖ విద్యావేత్త కేథరిన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు శ్రీమతి సత్యబాల రత్నరాజు ఈనెల ఐదో తేదీన కన్నుమూసారు. భీమిలి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రచారంలోనున్న ఆలీవర్ రాయి మరెవరో కాదు శ్రీమతి సత్యబాల కుమారుడే. విద్యార్థుల భావి జీవితం కోసం అహర్నిశలు శ్రమిస్తూ శ్రీమతి సత్యబాల మరియు వారి భర్తయైన రత్నరాజులు వేసిన బాట ఎన్నదగిందని, అది తర్వాతి తరంలో రాబోయే అటువంటి వారెందరికో దిశానిర్దేశం చేయగలదన్నది మరణవార్త విన్న అనేకులిచ్చిన సాక్ష్యం.



ఆలీవర్ రాయి

**(పేపరు పూర్తౌతున్న సమయాన అందిన వార్త మీకిలా అందించాం. పూర్తి వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో పాఠకులు చదవగలరు - ఎడిటర్.)**

## అరణ్యాన్ని విద్యారణ్యంగా మార్చిన చదువుల తల్లి శ్రీమతి సత్యబాల రత్నరాజు

తదుపరి 'క్రైస్తవనాడు'లో

## రెవ.డా.నిరీక్షణ కంచర్ల గారికి పాస్టర్ ప్రేమ్‌కుమార్ దంపతుల కృతజ్ఞతలు


తెలంగాణ, సదాశివపేట

మరనాత థియోలాజికల్ సెమినరి డైరెక్టర్ రెవ.డా.నిరీక్షణ కంచర్లగారు మా ప్రాంతం సదాశివపేట పట్టణంలో తమ సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న చర్చిలో ప్రసంగించేందుకు విచ్చేసారు. ఆ సందర్భంలో వారిని కలిసి ఆహ్వానించగా.. వారు మమ్మల్ని ప్రేమించి మేము ఆరాధన చేస్తున్న స్థలాన్ని దర్శించి సంఘం కొరకు, మా కొరకు, 'క్రైస్తవనాడు' కొరకూ ప్రార్థించారు. అందుకు వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం.





## శతాబ్దం దాటిన సేవ







రాష్ట్రం కాని రాష్ట్రంలో.. భాష కాని భాషలో.. క్రీస్తునందు.. ఓ సామాన్య కుటుంబమైన.. పాస్టర్ ఎ.ఎన్.మాత్యు దంపతులు.. ప్రారంభించిన పరిచర్య.. నూరేండ్లు దాటింది! పితరులు చేసిన సేవను అద్భుతమైన రీతిన కొనసాగిస్తూ.. నేటి తరం వారిని ఆలోచింప జేస్తూ.. ప్రభు సేవ చేస్తున్నారంటే చాలు.. తనమన తేడా చూపక సహకారాన్ని అందించే.. అమ్మగా సాక్ష్యం పొందినవారే.. క్రీస్తునందు సహోదరి, 'యూపీఎఫ్' వ్యవస్థాపకులు డా. జాయ్ చెరియన్ గారు!

శతాబ్దం దాటిన సేవలను గుర్తుచేసుకొంటూ డా. జాయ్ చెరియన్ దంపతులు డిసెంబర్18వ,తేదీన హైదరాబాదులో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఓ ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో సేవ చేస్తున్న పాస్టర్ ఏ ఎం అబ్రాహాముగారు స్వయానా డా. జాయ్ చెరియన్ గారికి సోదరులే.

(ఆ పుస్తకంలోగల అనేక విషయాలు మరనేకుల్ని బలపరచి పురిగొల్పగలవన్న సాక్ష్యాన్ని బట్టి ఫిబ్రవరి నుంచి వాటిని 'క్రైస్తవనాడు' పేపర్లో అందించగలం- ఎడిటర్.)



సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★



# జనాధిపతి

(మొదటి పేజీ తరువాయి) నరులు దేవుని పోలిక, స్వరూపమని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. అందువల్లే మనుష్యులు సృష్టిని తమ ఆధీనంలో ఉంచుకొని పాలించగలుగుతున్నారు. సృష్టిలో సమస్త జీవరాశులపై మన ఆధిక్యత సుస్పష్టం. వాటినేం చేసినా అవి ఎదురు ప్రశ్నించవు. నరుడు దేవుని కుమారుడు. ఆ నరుని నుండే స్త్రీని చేసిన దేవుడు వారిని ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దాని లోపరచుకోమని ఆశీర్వదించినట్లు ఆదికాండంలో చదువగలం. దేవుని ఆశీర్వాదాన్ని బట్టి మొదటి నరులైన ఆదాము, హవ్వలు ఫలించి విస్తరించారని పరిశుద్ధ గ్రంథంను బట్టి గ్రహిస్తున్నాం. అలా మొదలైన నరుల ప్రస్థానం నేటికి కోటానుకోట్లుగా కన్పడుతున్నారు. ప్రస్తుతం జీవించియున్నవారి సంఖ్యే సుమారు 700 కోట్లన్నది ఇప్పటి గణాంకం. ఇప్పటికి వరకు చనిపోయిన వారెందరో అంచనా కూడా వేయలేం. ఇక ముందు ఈ లోకమెన్నాళ్లుంటుందో, ఇంకెందరు పుడతారో ఎవ్వరికెరుక? దేవునికే ఎరుక! ఏమంటారు? ఇంత మందిలో అనేక జనాంగములున్నాయి. ఒక్కో జనాంగానిది ఒక్కో ప్రత్యేకత. వారి వారి దేశ కాలమాన పరిస్థితులను బట్టివారి రంగు రూపు ఉండుట చూస్తున్నాం. అలాగే వారికి అనేక బాషలుండుట కూడా మనకు తెల్సిందే. దేశాలు, భాషలు ఎలా ఏర్పాడ్డాయని ఆలోచిస్తే లోకంలో జవాబు ఒకింత దొరుకుట అసాధ్యం. కాని పరిశుద్ధ గ్రంథంను చదివినవారికి జవాబు సులువే!

**మహోన్నతుడు జనములను వారి స్వాస్థ్యములను విభాగించినప్పుడు, నరజాతులను ప్రత్యేకించినపుడు.... ★**


జనులను వారి వారికనుకూలమయ్యే ప్రాంతాల్లో దేవుడే వారిని ప్రత్యేకపరచి ఉంచారని లేఖనాన్ని బట్టి గ్రహిస్తుంటే మనకు ఇప్పుడెంతో ఆశ్చర్యంతోబాటు ఆనందంకూడా కల్గుతుంది కదా! భూమి పై ఒక్కొప్రాంతంలో వారు ఒక్కోలా ఉంటారు. ఆయా ప్రాంతాల్లో పుట్టిన, లేక పుడుతున్న వారందరూ అలాగే ఉండుట చూస్తున్నాం. ఆఫ్రికా వారొకలా, జపానువారొకలా, చైనీయులొకలా, భారతీయులొకలా ఇదంతా గమనిస్తుంటే ఎవరికైనా ఆశ్చర్యంగానే ఉంటుంది. ఇక దేశాలెలా ఏర్పడ్డాయో చూద్దాం...

**....వారిలో ఒకని పేరు పెలెగు, ఏలయనగా అతని దినములలో భూమి దేశములుగా విభాగింపబడెను. ★**

ఎప్పుడో పూర్వకాలమందు పెలెగు అనునతడు జీవించిన దినములలోనే భూమి దేశములుగా విభాగింపబడెనని పరిశుద్ధ గ్రంథం చెప్పుట మనకెంతో ఆదరణ ఇతరులకు ఆశ్చర్యం. కాదంటారా? అవుననే అనగలం. ఇంతవరకు దేవుడే నరజాతులను ప్రత్యేక పరచినట్లు, భూమిని దేశములుగా విభాగించినట్లు లేఖనాల్లో చూసాం. ఈ విషయం ప్రపంచంలో అనేకు లకు తెలియదు. ప్రశ్నిస్తే జవాబు చెప్పని వారెందరో కన బడతారు. కాని మనమైతే పరిశుద్ధ గ్రంథంను బట్టి ఆయా ప్రశ్నలకు జవాబు ఇవ్వగలం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

ఇక భాషలను గూర్చి పరిశుద్ధ గ్రంథమిచ్చు సాక్ష్యమేం టో కూడా చూద్దాం. పూర్వ కాలంలోనే జనాంగాలన్నీ ఒకేచోట ఒకే భాషను కలిగున్నట్లు పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. వారంతా కూడి ఆకాశాన్నంటే గోపురముతో బాటు తామంతా నివశించడానికి అవసరమయ్యే పట్టణాన్ని కట్ట సంకల్పించారని దేవుని వాక్యం తెలుపుతుంది. అలా కట్టి పేరు సంపాదించుకొందామని వారు భావించినట్లు అక్కడే చదువగలం. అది దేవుని ఉద్ద్యేశానికి భిన్నమైనది. దేవుని ఉద్దేశ్యం – వారు ఫలించి విస్తరించాలని. భూమిని నిండించి దాని లోపరచుకోవాలని. తద్విరుద్ధంగా నాటి జనాంగం చేయుటను బట్టి దేవుడు వారి భాషలను మార్చి వారిని భూమియందంతటను చెదరిగొట్టినట్లు చదువగలం. ఈ చర్యను బట్టి కొందరు దేవునిని తప్పుగా అర్థం చేసుకొన్నారని తెలుస్తుంది. దేవుని చర్యలెప్పుడు సహేతుకమైనవే. ఎందుకంటే వారలా కట్టుకుంటూ పైపైకి పోతుంటే ఏదో ఒకనాడు ఆ గోపురమే వారిపై పడిపోతుంది. తద్వారా దేవుని పిల్లలైన వారిలో ఎందరో చనిపోతారు. ఫలించి విస్తరించాలన్న దేవుని కోరిక తీర్చక, వారు చనిపోవుట దేవుడు ఎలా ఇష్టపడతారు? ఆలోచించాలి. అంతెందుకు మన బిడ్డలు ఎదిగి హాయిగా జీవిస్తూ ఫలిస్తుండాలని కోరుకోమా? కచ్చితంగా కోరుతాం. మనం కూడా దేవుని బిడ్డలమేగా! అందుకే భవిష్యత్తు ఎరిగిన దేవుడు దేశాలను, భాషలను ఏర్పాటుచేసి తన బిడ్డలు భూమియందు సుఖసంతోషాలతో జీవించాలని ఆశించారు. మనకోసం భూమిపైనా, లోపలా ఏర్పాటు చేసిన వాటిని అనుభవిస్తూ వాటిని మనకోసం ముందుగానే సిద్ధపరచిన దేవుని ప్రేమ ఎట్టిదో తెలుసుకొంటుంటే ఎంతో ఆశ్చర్యం కలుగకమానదు. మనకోసం భూమిని సిద్ధపరచి అందు ఇట్టి ఘనమైన ఏర్పాట్లను చేసిన దేవునిగూర్చి మనందరం ఆలోచిస్తూ ఆయన్ను మాత్రమే మహిమపర్చాలని ఎరగాలి. తద్వారా మన జీవితం ముగియగానే మనల్ని మరలా ఆయనే తన చెంతకు చేర్చుకొంటారని చెప్పే పరిశుద్ధ గ్రంథం ప్రకటన వినుట శ్రేయస్కరం. జనాంగములను చేసిన దేవుడే జనాంగములకు అధిపతియై యుండుట మంచిది. మనల్ని పాలించేది దేవుడైయుండాలి. ఆయనచే ఏర్పరచబడిన పాలకుల పాలనలో మనం సంతోషిస్తూ దేవుని స్తుతించాలి. అట్టి జనులున్న దేశం ఆశీర్వాదానికి నోచు కుంటుందనుటలో సందేహమే లేదు. లోకంలో పాలకులు, అధిపతులు ఎందరైనా ఉండొచ్చు గాక! అయితే దేవుడే 'జనాధిపతి' అని ఎరుగుతూ అనేకులకు తెలియపరచువారే ఆధ్యాత్మిక నాయకులు. వారి మాటలు విని ఆచరించుట జనములకు ఆశీర్వాద కారణం కాగలదు. మీపై నాయకులుగానున్నవారు దేవునికి లెక్క అప్పగింప వలసినవారని పరిశుద్ధ గ్రంథం భరోసా ఇస్తుంది. అందునుబట్టి నాయకులను లెక్క అడిగేది దేవుడని వారు గ్రహించాలి. దేవునిని ఎవరూ మోసగించలేరు. ఏమార్చ లేరు. అందువల్లే అనేకమంది నాయకులు తర్వాత రోజుల్లో గుర్తింపులేకుండా పోతున్నారు. కొందరేమో అనుకోని విధంగా గొప్ప నాయకులుగా తీర్చబడుతున్నారు. లోకంలో అందరిచే గౌరవించబడుతున్నారు. పాలించే నాయకులం దరూ తమపై ఉండి నడిపించే 'జనాధిపతి'అయిన దేవుడున్నాడని గుర్తుంచు కోవాలి. అలాంటి వారే కలకాలం సుఖసంతోషానందాలతో ఉంటూ దేవుని జనాం గమును పాలించగలరు. అట్టివారికి అన్ని విధాలా దేవుడే సంరక్షకుడు. మనకు అట్టినాయకులే అనుగ్రహించబడాలి. అనుగ్రహించబడినవారు సక్రమపాలన అందించగలరు. అందుకు మనవంతుగా దేవునిని ప్రార్థిద్దాం.

**యెహోవా ఆకాశమందు తన సిహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపాలన చేయుచున్నాడు. ★**




క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

***పాఠకులకో విన్నపం :*** 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్భోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu
• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

## ఇవేం గొడవలు!



క్రైస్తవ్యాన్ని ప్రక్కదారిపట్టిస్తున్న బోధకులు(?) ఈమధ్య కాలంలో సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. యేసు బోధల్ని.. తద్వారా పరిశుద్ధగ్రంథంలో ఆవిష్కారమయ్యే దేవుని మనసుని ఇతరులకు చెప్పాల్సిన విధంగా వారు చెప్పలేకున్నారు. పరిశుద్ధగ్రంథంలోనున్న మాటల్ని ఇతరులు ప్రశ్నించినా.. విమర్శించినా సాత్వికంతో సమాధానం చెప్పాల్సిందేగాని వారిని తిరిగి విమర్శించుట, ఇష్టానుసారంగా వారి గురించి మాట్లాడుట క్రైస్తవులకు తగదన్నది ఎరుగని బోధకులెక్కువై లేనిపోని గొడవలకు కారణమగుట కడుశోచనీయం. ఆ విధంగా గొడవలకు కారణమయ్యే పరుష పదజాలాన్ని వాడేవారు బోధకులనబడరు. ఎవరేవిధంగా ప్రశ్నించినా, సందేహాలను రేకెత్తించినా జవాబెలా ఇవ్వాలోనన్నదానికి యేసు.. ఆయన శిష్యుల జీవితాలే మాదిరి. వాటిని మాదిరిగా చేసుకోక, లేనిపోని ఆధిపత్యాలకై వెంపర్లాడే స్వభావాలతో దర్పం వెలిబుచ్చే దౌర్భాగ్యస్థితి కనబరచేవారు ఏనాటికీ క్రీస్తు శిష్యులు కాలేరు. ఒకరిపై ఒకరు నిందలేసుకొంటూ.. ఎగతాళి చేసుకొంటూ.. దేవుని గురించే మేం చెబుతున్నామంటున్న వారెవరైనా.. వారి ధోరణి ఆక్షేపణీయం. అది ఆధ్యాత్మికత అన్పించుకోదన్నది ఆధ్యాత్మికతలో అనుభవంగడించిన వారి హితవు. సోషల్‌మీడియా వేదికగా క్రైస్తవ, హైందవ ముస్లింల మధ్య జరుగుతున్నవి ఇప్పటికే చాలాచోట్ల గొడవలకు దారితీస్తున్నాయని వింటున్నాం. వీరిలో ఇస్లాం బోధకుల ధోరణి ఒకింత మర్యాదపూర్వకంగా ఉంటోంది. బోధలవల్ల మతాల మధ్య ఏర్పడే లేక ఏర్పడే అవకాశమున్న గొడవలు మరింత తీవ్రం కాకముందే మేల్కొనాల్సిన అవసరం అందరిపై ఉందన్నది గమనార్హం. దేవుని గురించి చెప్పేవారు గ్రంథాలను బట్టి బోధించొచ్చు.. ప్రశ్నించి తెలుసుకోవచ్చు. అంతేగాని, దైవం పేరున గొడవలురేగేట్లు ప్రవర్తన కనబర్చేవారు దేవుని గురించి చెప్పుట విడ్డూరం అంటున్నారు వాక్యాసక్తిపరులు. "ఎవరైనా బోధించేటప్పుడు దైవోక్తులను బోధించునట్లుండవలెను" అన్న పరిశుద్ధగ్రంథంలోగల వాక్యం క్రైస్తవ బోధకులమంటున్నవారైనా ఆచరణలో చూపాల్సిందే. అలాగే, "హేతువడుగా ప్రతివానికి సాత్వికముతో సమాధానమివ్వాలి" అన్న వాక్యాన్నీ ఆ యా బోధకులు ఇతరులకు కనబర్చాలంటున్న వారి హితవు వినుట శ్రేయస్కరం! ఏమంటారు?

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నామకార్థానికా దేవుడు?

తల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలన్న ప్రేమ కన్పరుస్తారు. భవిష్యత్‌లో ఏలోటూ లేకుండేట్లు ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలేస్తారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇది తరతరాలుగా జరుగుతున్నదే. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో మాత్రం 'దేవుడు' అన్న పదానికే అనేకుల్లో చోటులేకుండుట చూస్తుంటాం. యేసుని నమ్మిన వారనేకుల్లో సహితం దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వారికి దేవుడు. ఇది దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధగా ఉంటుంది. మీరూ కూడా ఆలోచించాలి! మీ జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని గొప్పగా మలచాలని ప్రయాసపడుతూ మన:శాంతిని కోల్పోయేవారెందరో కన్పడుతుంటారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్ఫూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా అనేకులకు వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివారు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటారు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవుడు తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను.** ★

దేవుడు ఆశీర్వదించి మనకు కలుగజేస్తున్నది కుటుంబమని పై వాక్యం నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. కాబట్టి దైవాశీర్వాదమైన 'కుటుంబమును' తృణీకరించకండి. ఆశీర్వాదమంటే 'కుటుంబము.' పై వాక్యంలో వలే ఉండేందుకు కుటుంబంలో ప్రతీవారు ప్రయత్నించాలి. 'కుటుంబము' అలానే ఉండాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తు‌చేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చ్ 70 సంవత్సరాల వేడుక


సంఘ సేవలను సభికులకు తెలుపుతున్న రెవ.పి.వి.ప్రసాద్

విశాఖ జిల్లాలో బాప్టిస్ట్ చర్చ్ ల్లో కల్వరి చర్చిదో ప్రత్యేక శైలి. బాప్టిస్ట్ సంఘాల్లో తరచూ జరిగే వివాదాలకు తావివ్వని సంఘంగా గుర్తింపు నొందింది .అందుక్కారణం – మా పెద్దలే అంటారు సంఘ విశ్వాసులు. వారలా సాక్ష్యమివ్వడానికి ..పెద్దలు నిరంతరం చేస్తున్న కృషే! సంఘం తరపున సమాజానికి తమవంతుగా ఏమేమి చేయగలమని ఆలోచించుటలో మా పెద్దలు ముందుంటారు. అందరూ సంఘ క్షేమాన్ని కోరేవారే. అది రెండేండ్లకో మారు తమ పదవులను వీడి తర్వాతి వారికి సంతోషంగా అప్పగించుటలో మేం చూస్తూనే ఉంటాం. అలా వచ్చిన వారు సహితం తమ పదవీ కాలం అనంతరం అదే ధోరణి కనబరుస్తారు. అందుకే మా సంఘలో వివాదాలకు తావే లేదంటారు విశ్వాసులు. అలా అందరూ కలిసి మెలసి ముందుకు సాగడం వల్ల అనేక కార్యక్రమాలు చేయగలుగుతున్నామనీ వారు సాక్ష్యమిస్తుంటారు సంఘ విశ్వాసులు.


సంఘాధ్యక్షులు రెవ.పి.వి.ప్రసాద్‌కు సన్మానం


ముఖ్య ప్రసంగానికి విచ్చేసిన బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా.. రెవ.డా.మని చాకో


రోలాండ్ విలియమ్స్‌కు సన్మానం

## సువార్తల్లో, సహకారాల్లోనూ ముందున్న సంఘం

సంఘం తరపున పరిసర ప్రాంతాలతోబాటు దూర ప్రాంతాల్లోనూ సువార్త ప్రకటిస్తుంటారు.ఆయా ప్రాంతాల్లో అక్కర గల చోట్ల చర్చి నిర్మాణాలూ గావిస్తుంటారు.అనేక క్రైస్తవ సంస్థలకు ఆర్థికముగాను భరోసాను ఇస్తున్నారు. అందు ఇంటింటా సువార్త,ఫిబా రేడియో,బైబిల్ సొసైటీ తదితరమైనవి ఉన్నాయని తెలుస్తోంది. ఇన్ని రకాలుగా సహకరిస్తూ సంఘం తరపున యేడాది పొడుగునా అనేక కార్యక్రమాలు చేయడం కల్వరి పెద్దలకు, సంఘస్తులకే చెల్లిందన్న సాక్ష్యం పొందడం ఒకింత ఆశ్చర్యం.


శుభాకాంక్షలందిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్


రెవ.జి.మాత్యూ పీటర్


## ప్రతియేటా ప్రముఖులతో సభలు

ప్రతి యేటా పేరొందిన బోధకుల్ని ఆహ్వానించి సభలు నిర్వహిస్తున్న విధానం అనేక సంఘాలు అనుసరిచదగినది.ఇటువంటి సభలు విశాఖలోనే గాక ఇతర జిల్లాల్లోనూ నిర్వహిస్తుంటారు.అందులో భాగంగానే ఈ యేడాదీ బొబ్బిలిలో ఈ నెల ఆఖరున సభలు నిర్వహిస్తున్నారు .ఈ సభల్లో ప్రసంగానికి హైదరాబాద్ నుంచి బ్రదర్ పి.ఉపేంద్ర వస్తున్నారు.

## విశాఖ గురజాడ కళాక్షేత్రం నిండింది



క్వయర్

ఓ సంఘం నిర్వహించే కార్యక్రమానికి విశాఖలోనున్న గురజాడ కళాక్షేత్రం నిండిపోవడం ఆశ్చర్యమే .గతంలో చాలా సభలు నిర్వహించినా హాజరు మాత్రం అంతంత మాత్రమేనన్నదివిశాఖ వాసులు ఎరుగందికాదు.అందు పేరొందిన మిషనరీలు ఉన్నారు.కాని, కల్వరి బాప్టిస్ట్ చర్చ్ వారి '70 ఏండ్ల వేడుక'లో మాత్రం పూర్తిగా నిండిపోయింది. అదీ ఓ సారే కాదు, ఆ వెంటనే సంఘం నిర్వహించిన 'క్యాండిల్ సర్వీస్' కార్యక్రమానికి అంతే హాజరు.ఈ సంగతులు విశాలో అనేకుల్ని ఆలోచింపజేస్తున్నాయి. పురిగొల్పు తాయనీ వింటున్నాం.


ఆఫీస్ స్టాఫ్‌కు సన్మానం

సంఘ పెద్దలు రెవ.డి.జె.ప్రవీణ్ చందు, రెవ.కె.వేదమణి, రెవ.జి.జాన్ పీటర్, రెవ.పి.వి.ప్రసాద్, శ్రీమతి బి.జయ లక్ష్మి, టి.ప్రభు జయ కుమార్, కె.ఆర్.జాన్సన్, డి.రమేష్, ఎం.సంజయ్, ఎన్.శ్రీని వాసరావు తమ సంఘం తరపున చేస్తున్న ప్రతీ కార్యక్రమాన్ని బట్టి విశాఖ వాసుల అభినందనలు అందుకోవడమే గాక సంఘాభి వృద్ధికై అనేకులు ప్రార్థించేట్లు మాదిరి చూపుతున్నారు.కల్వరి బాప్టిస్ట్ సంఘం 70 ఏండ్ల వేడుక దిగ్విజయంగా నిర్వహించుకున్నందుకు విశాఖ సంఘాలు, సేవకులు తమ అభినందనలు తెలుపుతూనే ఉన్నారు.

**2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు - కల్వరి బాప్టిస్ట్ చర్చ్, విశాఖపట్నం.**



ప్రశ్న : కోరేషు తల్లిదండ్రులెవరు?
జవాబు : కోరేషు తల్లి – ఎస్తేరు, తండ్రి అస్తగెస్
ప్రశ్న : తప్పిపోయిన కుమారుని ఉపమానంలో పెద్ద, చిన్న కుమారులెవరు?
జవాబు : పెద్దకుమారుడు : దేవదూత
చిన్నకుమారుడు : పరిసయ్యుడు
ప్రశ్న : దావీదు తల్లి పేరేమిటి?
జవాబు : దావీదు తల్లి నహాస్

డా.జాన్ దేవదాస్, హైద్రాబాద్

ఏ సందేహమున్నా లేక వీటిపై మరింత వివరంగా తెలుసుకోవాలన్న ఆసక్తున్నవారైనా 'క్రైస్తవనాడు' పోస్ట్ బాక్ నెం.:2, విశాఖపట్నం - 530 040 కి ఉత్తరం రాయగలరు.



## నూతన సంవత్సరంలో నూతనత్వమా?

ప్రతియేటా కొత్త సంవత్సరంలో కొత్త నిర్ణయాలతో నిత్యం నూతనంగా బ్రతకాలని వింటుంటాం, ప్రయత్నిస్తుంటాం. ఇది షరామామూలే! నిత్యం కొత్తగా కనబడాలంటే? మనల్ని నిత్యం నూతనంగా మార్చుతూ ప్రపంచానికి కనిపింపజేసేది యేసేనన్న జవాబు ఎందరికి తెలుసన్నదో ప్రశ్న! – రెవ.ఎం.ఎ.నాయుడు, విజయనగరం.




విశాఖపట్నం

# క్రైస్తవుల స్మశానానికి.. దారేది?!

విశాఖ క్రైస్తవ సెమెట్రి బోర్డు వారితోబాటు క్రైస్తవ నాయకులు, పెద్దలు, తుదకు విశ్వాసులు సహితం దశాబ్దాల పాటు శ్రమించి సాధించుకున్నారు ఓ రెండెకరాల స్థలం. అదీ నగర శివారు ప్రాంతంలో! మొదట పదెకరాలు, ఆ తర్వాత ఐదెకరాలు, తుదకు రెండెకరాలతో సరిపెట్టుకున్నట్లు సమాచారం.ఆ రెండెకరాలకు త్రోవలేదు.త్రోవ ఇస్తామంటున్నారట అధికారులు. అదెప్పుడు జరిగేనో దేవునికే ఎరుక అన్న చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయమై సెమెట్రి బోర్డు వారిని సంప్రదిస్తే అందులో కొంత నిజం లేకపోలేదు. మనకిచ్చిన స్థలం ప్రక్కనే ఉన్న పశువుల ఆసుపత్రికి ప్రక్కనుంచి త్రోవ ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారట! వారు ఎంత వేగంగా దారి ఏర్పాటు చేస్తే అంత మంచిది. క్రైస్తవుల సమాధుల దొడ్డి స్థల అవసరాన్ని గుర్తించి..స్థలాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు భావి తరాల క్రైస్తవులకు గుర్తుండి పోతారు . దశాబ్దాలుగా నెరవేరనిది ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరింది. అందుకు ఆయనకు క్రైస్తవులు కృతజ్ఞతలు చెబుతున్నారు. వచ్చేవి ఎలక్షన్ రోజులు. ఏ ప్రభుత్వం వస్తుందో తెలియని పరిస్థితి.ఈ త్రోవ విషయంలో జరిగింది ఆయనకు తెలియకపోవచ్చని పలువురు భావిస్తున్నారు. అందువల్ల ఈ త్రోవ విషయంలోనూ వారే తగు నిర్ణయం తీసుకుని ఏర్పాటు చేయాలన్నది క్రైస్తవుల ఆశ.ఆ క్రెడిట్ చంద్రబాబుకే దక్కాలన్నది అనేకమంది క్రైస్తవుల కోరిక.. ప్రార్థన కూడానూ!

సమాధుల దొడ్డి స్థలానికై గత పదిహేను యేండ్లగా ప్రయాసపడి.. సాధించిన వాల్తేర్ సెమెట్రి బోర్డు అధ్యక్షులు రెవ.జార్జి చీడి ,సెక్రెటరీ రెవ.గొంపాన జాన్ పీటర్ తదితర కార్యవర్గాన్ని విశాఖ క్రైస్తవులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులోను వారు చేయబోవు కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని అంటున్నారు.



సెమెట్రీ బోర్డ్‌వారికి సహకరిస్తున్న నాయకులకు, పాస్టర్లకు మా అభినందనలు! అలాగే మా ఆలోచనలు కార్యరూపం ధరించినప్పుడు

**వాల్తేర్ సెమెట్రీ వారి 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు**

మమ్మల్నెంతో ప్రోత్సహించి ముందుకు నడుపుతున్న మీ ప్రార్థనలనుబట్టి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. స్థలాభావంవల్ల తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా '5 ఇన్ 1' సమాధులను మేము ఏర్పాటు చేసినప్పుడు విభేదించక బలపర్చి మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మీ మద్దతు తెలిపినందుకు మరోసారి విశాఖ క్రైస్తవులకు కృతజ్ఞులమని తెలియజేసుకుంటున్నాం – వాల్తేర్ సెమెట్రీ కార్యవర్గం.

### సుమారు 200 ఏండ్లకు పైబడిన పురాతన కార్ట్ (గుర్రపు బగ్గి)



వాల్తేర్ సెమెట్రిలో ప్రవేశించిన వెంటనే కనబడుతుంది ఈ గుర్రపు బగ్గి. ఆనాటి నుండి గత కొన్నేండ్లవరకు ఎందరో మహానుభావులైన సేవకుల పార్థివ దేహాల్ని మోసుకొచ్చిందీ బగ్గి. అందు 'కెనడియన్ బాప్టిస్ట్ మిషన్ (సిబిఎం)' లో పేరెన్నికగన్న 'రాబర్ట్ డిక్సన్ స్మిత్' తదితరులున్నారు.




రెవ.జార్జ్ చీడి ప్రెసిడెంట్


రెవ.జి.మాత్యూపీటర్ సెక్రటరి


ఫాదర్.పి.థామస్ ట్రెజరర్




# శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ వారి 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు

ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.కుమార్‌బాబు ఆధ్వర్యంలో నాలుగేండ్లనుంచి సాగుతున్న ట్రస్ట్ కార్యక్రమాలు, అందుకు తగిన కారణాలు తదితర అనేక అంశాలు వ్యవస్థాపకులు ఎం.కుమార్‌బాబు మాటల్లోనే..! రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ప్రకటన గ్రంథము 18

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

6:14 నందు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథము వలెనై తొలగిపోయెను అని చదువుచున్నాము. దీని అర్థము దేవుడు ఆకాశమును లేకుండ చేసెను అని కాదు. 20:11 మరియు 21:1 చదువునపుడు కూడ దేవుడు ఆకాశమును లేకుండ చేసెను అఆ అర్థము కాదు. 6:14 నందు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథము వలెనై తొలగిపోయెను అని చదువుచున్నాము కాని తదుపరి ప్రకటన గ్రంథములో ఆకాశములు న్నట్లు చదువగలము (8:1, 10, 13, 9:1 మొదలగు చోట్ల)

6:14 నందు ప్రతి కొండయు, ప్రతి ద్వీపమును వాటి వాటి స్థానము తప్పెను అని చదువుచున్నాము.అనగా ప్రతి కొండ మరియు ప్రతి ద్వీపమును దేవుడు లేకుండ చేసెనని కాదు ఎందుచేతననగా కొన్ని సంవత్సరముల తరువాత భూకంపము సంభవించుట వలన తిరిగి ఇట్లు సంభవించునట్లు చదువగలము (16:20). భూమి ఎల్లప్పుడు ఉండునట్లు దేవుడు సృష్టించాడు (ప్రసంగి 1:4, కీర్తన 104:5)

6:15 నందు 7 తరగతుల ప్రజలు దేవుని ఉగ్రత కుమ్మరించబడుట గుర్తించుచున్నారు.

6:17 నందు ఉగ్రత మహాదినము వచ్చెను అని చదువుచున్నాము. ఇచ్చట వ్రాయబడిన ఉగ్రత మహాదినము యేసు క్రీస్తు 1000 సంవత్సరముల పరిపాలన తరువాత ఉన్న దేవుని ఉగ్రత తీర్పు అనగా రోమా 2:5, 14:15 మరియు ప్రకటన 20:11-15 నందు వ్రాయబడిన ఉగ్రత తీర్పును గురించి వ్రాయబడలేదు.

6:17 నందు వ్రాయబడిన ఉగ్రత మొదటి 3 1/2 సంవత్సరములలో 6వ ముద్ర విప్పినపుడు ప్రారంభమై 7 బూరల కాలములలో కొనసాగరు మరియు 7 ఉగ్రత పాత్రల కాలములలో కొనసాగును అనగా 7 సంవత్సరములు శ్రమలకాలము అంతము వరకు కొనసాగునట్టి ఉగ్రత గురించి 6:17 లో వ్రాయబడింది (6:17, 11:18, 15:1, 15:7, 16:1, 16:19 మొదలగు వచనములు).ఆరవ ముద్ర విప్పినపుడు సంభవించునట్టి గొప్ప కార్యములను బట్టి ఆ సమయము యేసుక్రీస్తు రెండవ రాకడ సంభవించునని తలంచకూడదు. ఆరవ ముద్ర విప్పబడిన తరువాత ఇంకా అనేకమైనవి సంభవించవలసియున్నవి అనగా ఆరవ ముద్ర విప్పబడిన తరువాత 7:1 నుండి 19:10 వరకు ఉన్న సంఘటనలు సంభవించవలసియున్నవి. ఈ సంఘటనల తరువాత యేసుక్రీస్తు రెండవ రాకడ సంభవించును.

## 7వ అధ్యాయము

7వ అధ్యాయములో విమోచించబడిన వారి రెండు గుంపులను గూర్చి చదువగలము. మొదటి గుంపు 144000 మంది యూదులు రెండవ గుంపు అనగా ఇక ముందు దూతలు బూరలు ఊదుచుండగా అట్టి తీర్పుల నుండి కాపాడబడుటకు దేవుడు ఈ మొదటి గుంపునకు చెందిన 144000 మందిని ముద్రించుచున్నాడు (7:23, 8:7-12, 9:4). వీరిని గురించి 7:1-8లో చదువగలము. రెండవ గుంపు వారు మహాశ్రమల కాలమునందలి భక్తులు. ఈ రెండవ గుంపు గురించి 7:9-17 నందు చదువగలము. 7వ అధ్యాయము నందు కాలక్రమము అనుసరించి ఉన్న సంఘటనలు కాకుండ కొన్ని సత్యములను మధ్యంతరముగా దేవుడు తెలియచేయుచున్నాడు. ఇది మధ్యంతరముగా వ్రాయబడిన మొదటి భాగముఈ అధ్యాయము 6వ ముద్రకును మరియు 7వ ముద్రనకు మధ్య మధ్యంతరముగా వ్రాయబడియున్నది. అనగా 6వ ముద్ర విప్పబడిన తరువాత మిగతా 7 సంవత్సరములలో సంభవించునవి ఇందులో వివరించబడినది.

7:1 నందు నలుగురు దూతలను గురించి చదువుచున్నాము. వీరు మొదటి నాలుగు బూరలు ఊదుటకు నియమింపబడిన దూతలు అనగా 144000 మంది యూదులు ముద్రించబడు వరకు తీర్పునకు గురి చేయు తమ నాలుగు బూరలను ఊదకూడదని వారితో చెప్పబడెను. అనగా 144000 మంది ముద్రించబడిన తరువాత దూతలు 7 బూరలు ఊదిరి అని గ్రహింపగలము.

7:1 నందు నలుగురు దూతలు భూమి యొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొని యున్నారు (యెషయా 11:12, ప్రకటన 20:8, మత్తయి 24:31).

7:2 లో ఒక దూత దేవుని ముద్ర కలిగి యున్నట్లు చదువుచున్నాము.అనగా 144000 మంది నొసటిపై దేవుని పేరు వ్రాయబడును కేదా ముద్రించబడును అని అర్థము (14:1)

7:3 నందు దూత భూమికి .. హానిచేయవద్దని బిగ్గరగా చెప్పెను అని చదువుచున్నాము కాని 144000 మంది ముద్రింపబడిన తరువాత భూమిపై కలిగిన హాని గురించి 8:7-11లో చదువగలము.

7:3 నందు 144000 మంది గురించి వారు దేవుని దాసులు అని వ్రాయబడియున్నది కాని సంఘము 4:1 నందు ఆరోహణమైనపుడు అప్పటికి వారు దేవుని దాసులు కారు ఒక వేళ ఆ పాటికి దేవుని దాసులై ఉండియుండిన యెడల వారు రూపాంతరము పొందుకొనియుండెవారు (థెస్స 4:16, 1కొరింథి 15:23) కాని వారు సంఘము యొక్క పరలోక ఆరోహణము తరువాత అపో.కా॥ 2:16-21 లో వ్రాయబడిన ప్రవచనముల ప్రకారము రక్షణ పొందినవారు. అట్లు వారు రక్షణ పొంది దేవుని దాసులుగా మార్పబడి ఆ తరువాత వారుదేవుని చేత ముద్రించబడియున్నారు.అందుచేతనే అట్లు ముద్రించబడినపుడు దేవుని పేరు తమపై వ్రాయబడియున్నది (7:3, 14:1).

7:3 నందు చెప్పబడిన ముద్ర వాస్తవముగా ముద్ర అయి ఉంటుంది.అనుటకు ఋజువులు

1. ఈ ముద్ర వాస్తవమైన ముద్రగా 7:3 మరియు 14:1 నందు చదువగలము.
2. మొదటి నలుగురు దూతలు బూరలు ఇకముందు ఊదనైయుండగా ఆ బూరలు ఊదుటను బట్టి తీర్పులు మరియు హాని ఈ 144000 మంది యూదులకు కలుగకుండ ఆ ముద్రలు కనులు చూచునట్లుగా వారు ముద్రించబడిరి. (7:3, 8:7-12)
3. అయిదవ బూర ఊదునపుడు ముద్రింపబడిన 144000 మందిని దేవుడు కాపాడుచున్నాడు (9:4)
4. క్రూరమృగము తన ప్రజలకు వాస్తవముగా ముద్రను ముద్రించుచున్నాడు (13:16-18, 14:9, 20:4). కనుక దేవుడు కూడ తన ప్రజలైన 144000 మందికి వాస్తవముగానే ముద్రను ముద్రించుచున్నాడు అని ఖచ్చితముగా చెప్పగలము.
5. 144000 మంది నొసట దేవుని నామము ముద్రించబడినదిగా చదువుచున్నాము (7:3, 14:1).
6. జయించు వానిపై వాస్తవముగా పేర్లు వ్రాయబడును (3:12, 22:4) కనుక 144000 మందిపై వ్రాయబడు పేరు వాస్తవముగానే ఉండును)

7:4 నందు 144000 మంది యూదులను తన కొరకు ప్రత్యేకించుకొనుచున్నాడు. ప్రవక్తయైన ఏలీయా దినములలో 7000 మందిని దేవుడు తన కొరకు ప్రత్యేకించుకున్నాడు. అదే విధముగా దానియేలు యొక్క 70వ వారమునందలి మొదటి 31/2 సంవత్సరములలో 144000 మంది యూదులను తన కొరకు ప్రత్యేకించుకుంటాడు.

7:4 ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడినవారు 144000 మంది అని చదువుచున్నాము.కనుక వీరు అన్యజనులలో నుండి దేవుడు తన కొరకు ప్రత్యేకించుకొనిన వారు కారు వీరు ఇశ్రాయేలులో 13 గోత్రములు ఉండి యుండగా దేవుడు అందలి 12 గోత్రములలో నుండి మొదటి 31/2 సంవత్సరములలో తన కొరకు ప్రత్యేకించుకున్న ప్రజలు. 7:5-8 లో 12 గోత్రముల పేర్లు వ్రాయబడియుండగా అందులో దాను గోత్రము పేరు వ్రాయబడలేదు. దాను గోత్రము వారు చేసిన విగ్రహ ఆరాధనను బట్టి దేవుడు ఆ గోత్రము యొక్క పేరు ద్వి.కా॥ 29:18-21 ప్రకారము తొలగించెనని అనేకులు వ్యాఖ్యానిస్తారు. కాని ఇశ్రాయేలు చరిత్ర పఠించునపుడు అన్ని గోత్రముల వారు కూడ విగ్రహ ఆరాధనా చేసియున్నవారే. అందుచేత దాను గోత్రము ప్రజలు ఆ దినములలో దేవుని దాసులుగా ఉండలేదు కనుక ఆ గోత్రము పేరు వ్రాయబడలేదు అనునది వాస్తవము. కాని యేసుక్రీస్తు 1000 సంవత్సరముల పరిపాలన కాలములో దాను గోత్రమును దేవుడు పునరుద్ధరించును (యెహెజ్కేలు 40:30-35, ప్రకటన 21:12).

7:5-8 లో దాను గోత్రము లేదు కాని యోసేపు కుమారుడు మనషే ఒక గోత్రముగా వ్రాయబడియున్నాడు. యోసేపు మరియొక కుమారుడు ఎఫ్రాయీమునకు యోసేపు గోత్రము అని వ్రాయబడుట గమనించగలము. ఇశ్రాయేలు యొక్క 12 గోత్రముల పేర్లు వ్రాయునపుడు సామాన్యముగా లేవి గోత్రము పేరు ఉండదు. ఎందచేతననగా వారు ఇశ్రాయేలు దేశమునకు దేవుని యాజకులు, కాని ఇచ్చట దేవుడు లేవి గోత్రము యొక్క పేరు విడిచి పెట్టక దాను గోత్రము పేరు విడిచి పెట్టబడినది. ఎందుచేతననగా ఆ దినములలో దాను గోత్రము నుండి ఎవరు రక్షణ పొందరు.

7:5-8 వచనములలో 12 గోత్రముల పేర్లు చెప్పబడియున్నవి ప్రతి ఒక్క గోత్రము నుండి 12000 చొప్పున వారు రక్షణ పొందుకొనియున్నారు గనుక వారు దేవుని దాసులు అని వారి గురించి చెప్పబడియున్నది. అనగా వీరు దానియేలు 70 వారము యొక్క మొదటి 3 1/2 సంవత్సరములలో రక్షణ పొందుకున్నవారు. ఇచ్చట ఇశ్రాయేలు యొక్క 13 గోత్రముల యందలి 12 గోత్రముల పేర్లు చెప్పబడియున్నవి. కనుక వీరందరు యూదులై యున్నారు. ఒకటి గ్రహించాలి 4:1 నందు సంఘము పరలోకమునకు ఆరోహణమైయున్నది. తరువాత రక్షణ పొందుకొనిన యూదులలో నుండి 144000 మందిని దేవుడు రానున్న బూరల తీర్పులో నుండి కాపాడబడుటకు ముద్రించియున్నాడు. (7:2-3, 9:4) 12:5 నందు ఒక స్త్రీ కనిన మగశిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము యొద్దకును కొనిపోబడెను అని చదువుచున్నాము. ఈ మగశిశువు 144000 మంది యూదులను సూచించుచున్నాడు. దేవుని యొద్దకు కొనిపోబడెను అనగా వీరు మరణము రుచిచూడకుండ రూపాంతరము పొందుకొని పరమునకు చేర్చబడిరి అని అర్థము,తరువాత 144000 పరలోకములో ఉన్నట్లు (14:1-5) నందు చదువగలము. ఇందుకు సంబంధించి 12:5 వచనము మరియు 14:1-5 వచనముల వ్యాఖ్యానము చదువగలరు.

7:9-17 వచనముల మహాశ్రమల కాలమునందలి భక్తులకు చెందినది (6:8-1, 13:7, 13:15-17, 15:2-4, 17:6, 20:4, దానియేలు 7:21-27, 8:24, 9:27, 12:7, మత్తయి 24:9, 24:22)

7:9-17 నందలి భక్తులు అందరు హతసాక్షులుగా చంపబడినవారు. కాని ఇదివరకు చెప్పబడిన 144000 మంది వారు మరణించక రూపాంతరము పొందినవారు. హతసాక్షులుగా చంపబడువారి లెక్క సంపూర్తి కావలసియున్నదని అచ్చట చదువగలము. ఈ హతసాక్షుల గురించి తరువాత మనము 14:13, 15:2-4 మరియు 20:4-6 నందు చదువగలము. ఈ హతసాక్షులు గురించి ఎవడును లెక్కింపజాలని ఒక గొప్ప సమూహము అని 7:9 లో చదువగలము.అనగా ఒక మానవుడు ఈ సమూహమును చూచినపుడు లెక్కింపజాలడు అని అర్థము మరియు

7:9 నందు ప్రతి జనములో నుండియు... అని చదువగలము. అనగా ముఖ్యముగా వీరందరు అన్యజనులలో నుండి రక్షణ పొందినవారు.

7:9 నందు ఈ హతసాక్షులు దేవుని సింహాసనము ఎదుట ఉన్నట్లు చదువగలము.అనగా వీరు చంపబడినను 70వ వారము యొక్క చివరి గడియలలో పునరుత్థానము పొందుకొని పరలోకమునకు ఆరోహనమై గొఱ్ఱెపిల్ల యొక్క వివాహములో పాల్గొంటారు (19:1-10), ఇట్లు మొదటి పునరుత్థానము సంపూర్తి అగును అని 20:4-6 వచనములలో విశదమగును.

7:9 నందు వారి తెల్లని వస్త్రములు ధరించియున్నారు. ఇందుకు 6:9-11,
7:13-14 మరియు 19:8 వచనములను చూడండి.

(19వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

## 20. వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలు పెట్టెదను

– యెహోషువ 3:7

దేవుడు ఈ వాగ్దానమును యెహోషువకు ఇచ్చాడు. 'నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందునని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలు పెట్టెదను' – యెహోషువ 3:7. మన చుట్టూ ఉండేవారికి మనము గొప్ప కావడము అసలు ఇష్టము ఉండదు. నీవు నాశనము కావడమునే నీ శత్రువులు ఇష్టపడతారు. నీకు తీరని రోగము రావడము, నీ కుటుంబము విడిపోవడము, నీవు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోవడము, నీవు ఏడ్వడమే వారికి ఇష్టం. కాని దేవుడు వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలు పెడతాడు. వారు చూస్తూ ఉండగా నీవు అత్యధికంగా ఎదిగిపోతావు. గొప్పతనము మనుష్యులవలన కలుగదు దేవుని యొద్ద నుండే రావాలి. కొందరు గొప్పతనముకొరకు ప్రాకులాడి అలసిపోయి కూలిపోతారు. కాని గొప్పతనము రాదు. కొందరు పదవులు కావాలని నలుగురు నన్ను గుర్తించాలని నలుగురిలో నా పేరు మారుమ్రోగాలని తపిస్తుంటారు. అవన్నీ వ్యర్థమైన తలంపులు. నీ ప్రయత్నాలవలన గొప్పతనము ఎన్నటికీ రాదు. గొప్పతనము సర్వశక్తుడైన దేవుని యొద్ద నుండియే వస్తుంది. దేవుడే ఒకర్ని తగ్గిస్తాడు. దేవుడే ఒకర్ని హెచ్చిస్తాడు.

'రాజైన దావీదు కూడను బహుగా సంతోషపడి, సమాజము పూర్ణముగా ఉండగా యెహోవాకు ఇట్లు స్తోత్రములు చెల్లించెను – మాకు తండ్రిగానున్న ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నిరంతరము నీవు స్తోత్రార్హుడవు. యెహోవా, భూమ్యాకాశముల యందుండు సమస్తమును నీవశము; మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరి మీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు. ఐశ్వర్యమును గొప్పతనమును నీవలన కలుగును, నీవు సమస్తమును ఏలువాడవు, బలమును పరాక్రమమును నీవు దానములు, హెచ్చించువాడవును అందరికి బలము ఇచ్చువాడవును నీవే' – 1 దినవృ.29:10-12

గొప్పతనము, ఐశ్వర్యము ఆయనవలన కలుగుతాయి. నీవు ఏదో నెలనెల చిట్టీవేసినందున నీకు గొప్పతనం రాదు. పైగా మోసపోతావు. నీవు నెల నెల చిట్టీ వేసి, వేసిన వాని చుట్టూ తిరుగుతావు. వాడేమో డబ్బంతా పోగుచేసుకొని అడ్రసు లేకుండా ఇంటికి తాళం వేసికొని వెళ్లిపోతాడు. అలాగాక నీవు దశమభాగము దేవునికి ఇచ్చి దేవుని ఘనపరచాలి. అప్పుడు ఆయన నిన్ను పట్టజాలనంతగా ఆశీర్వదిస్తాడో లేదో శోధించిచూడు. దేవుడు నీ పంటను తినివేయు పురుగులను గద్దిస్తాడు.

'యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువకాదు' – సామెతలు 10:22.

నీవు దేవుని మాట వినుటవలన, దైవకార్యములు చేయుటవలన గొప్పతనము కలుగుతుంది. నీవు దేవునికొరకు గొప్ప కార్యాలు తలపెట్టి విశ్వాసంతో ముందుకు సాగితే నీ వెంటే గొప్పతనం ఉంటుంది. కాని నీవు గొప్పతనాన్ని ముందు పెట్టుకొని నడిస్తే నీకు గొప్పతనము దొరకదు గొప్ప దేవుడు కూడా నీ అందుబాటులో ఉండదు. ఆయన ఆజ్ఞలకు లోబడడమే గొప్పతనము. యెహోషువ మోషేకు పరిచారకుడుగా ఉన్నాడు. ఆయనలో ఏ గొప్పతనము లేదు కాని దేవుడు అతన్ని గొప్పచేశాడు. మోషే ప్రజలతో మాట్లాడినప్పుడు యెహోషువ అతనికి పరిచర్య చేస్తూ అనేక విషయాల్లో అతనికి సహాయకుడైయుంటాడు. కాని దేవుడు యెహోషువ చేయి వదలలేదు. నీవు చేసే చిన్న పనికూడా దృష్టించే దేవుడు ఉన్నాడు. జాగ్రత్త! నీవు నీతిన్యాయాలతో చేసే ప్రతి పనిలో ఆయన ఉంటాడు. దేవుడు యెహోషువను చూసాడు. ఆయన పవిత్రంగా ఉంటూ దైవజనునికి సత్కార్యాలు, పరిచర్య చేస్తున్నాడు. గొప్పతనమేమీ కోరడము లేదు. ఘనతా ప్రభావములు ఆయనవలన కలుగుతాయి. యెహోషువను దేవుడు చాలా గొప్పగా దీవించాడు. వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేయ మొదలు పెడతాను అన్నాడు. దేవుడు మొదలు పెడితే ఇక ఆ కార్యము ఆగుతుందా? ఆగదు. యెహోషువ జీవితంలో కూడా దైవ కార్యము ఆగలేదు. ఆ కార్యము ఆరంభమై అక్షరాలా చుక్కలనంటుకుంది. యెహోషువ సూర్య చంద్రాదులను నిలిపివేశాడు. సూర్యుడా నిలువుమనగా సూర్యుడు నిలిచిపోయాడు. మోషే సూర్యుని ఆపలేదు కనాను రాజ్యంలో చేరలేదు. పిస్గా కొండపైనుండి దూరమున ఉన్న కనాను రాజ్యాన్ని చూసాడు. కాని యెహోషువ కనాను రాజ్యంలో ప్రవేశించాడు. గొప్ప చేసేవాడు దేవుడే గనుక నీవు పరిశుద్ధంగా ఉండి దేవుని సేవించు. ఒక రోజున నీ నీతి మిట్ట మధ్యాహ్నమువలె ప్రకాశిస్తుంది. పెంటకుప్పల మీద నుండి తన ప్రజలను ప్రధానులతో కూర్చోబెట్టే శక్తి ఆయనకే ఉంది. నీకు నీ పిల్లలు, నీ కుటుంబము గొప్పకావాలనే ఆశ ఉంటే దేవుని మాట మీరకు. ఆయన బలిష్టమైన చేతుల క్రింద దీనమనస్కుడవై ఉండు. తగిన సమయమందు ఆయన నిన్ను హెచ్చిస్తాడు. మాటకు మాట, క్రియకు ప్రతిక్రియ చేయకు. సాత్వికుడవై ఉండు. దేవుడు నిన్ను పైకెత్తుతాడు. నీ శత్రువుల ముందు ఆయన నీకు భోజన బల్ల సిద్ధపరుస్తాడు. వారి కన్నులయెదుట నిన్ను గొప్పచేస్తాడు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

నా సాక్ష్యము చూస్తే, తృణీకరింపబడన రాయినైన నన్ను దేవుడు మూలకు తలరాయిగా చేసాడు. చాలా మంది ఈమేంటి దేవుడు లేడని అంటుందని నన్ను తక్కువగా అంచనా వేశారు. కాని దేవుడు నన్ను పిలిచినప్పుడు నేను ఆయన ఆజ్ఞలు మీరకుండా ఆయన రెక్కల క్రింద దీనమనస్కురాలనై ఉన్నప్పుడు దేవుడు నన్ను గొప్ప చేయడం మొదలు పెట్టాడు. ఇప్పుడు ఆ కార్యము పట్టణాలు, జిల్లాఉ, రాష్ట్రాలు, దేశాలు దాటిపోయింది. సంఘములో 'దేవుని వెయ్యి నామములు' బోధించుటకు, పుస్తకముగా ప్రచురించుటకు దేవుడే ఆ గొప్ప భాగ్యాన్ని నాకు అనుగ్రహించాడు. నా సేవను అంచెలంచెలుగా దీవించాడు. గొప్పతనము, ఐశ్వర్యము ఆయనవలననే కలుగుతాయి.

## 21. యెహోవా మీ మధ్య అద్భుత కార్యములను చేయును

– యెహోషువ 3:5

దేవుడు చేసిన గొప్ప అద్భుతమేమిటంటే ఆయన దినదినము నీకు ఊపిరిపోస్తూ... నీ ప్రాణాన్ని నిలిపి నిన్ను సజీవుల లెక్కలో ఉంచి ఆత్మతో నింపుతూ... ఆయన మాటలను నిత్యము నీకు వినిపించడమే. దేవుడు మీ మధ్య అద్భుతము చేస్తాడు. అద్భుతకార్యములు జరగడము అందరికీ ఇష్టము. నా భర్త రోగము నయము కావాలి నా పిల్లలు క్లాస్‌లో ఫస్ట్ రావాలి మా కుటుంబములో దు:ఖము తీరిపోవాలి విడిపోయిన కుటుంబము తిరిగి కట్టబడాలి ఊడిపోయిన నా ఉద్యోగం తిరిగి రావాలి డాక్టర్లు నయం చేయని రోగము క్షణంలో మాయమైపోవాలి. ఇలాంటి అద్భుతాలకొరకు అందరూ ఎదురు చూస్తారు. దేవుడు ఆశ్చర్యకరుడు.

'యెహోవా, వేల్పులలో నీవంటి వాడెవడు పరిశుద్ధతనుబట్టి నీవు మహానీయుడవు స్తుతికీర్తనలనుబట్టి పూజ్యుడవు అద్భుతములు చేయువాడవు' – నిర్గమకాండము 15:11. ఆయన నామము అద్భుతములు చేయువాడు. మీకు అద్భుత కార్యము జరగాలంటే ఒక షరతు ఉంది. 'యెహోషువ – రేపు యెహోవా మీ మధ్య అద్భుతకార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను' – యెహోషువ 3:5. అద్భుతకార్యములు కావాలంటే నీకు పరిశుద్ధత అవసరము. రేపు నీకు అద్భుతకార్యము కావాలంటే ఈ రోజు నీవు దేవుని సన్నిధిలో పరిశుద్ధపరచుకోవాలి. పక్షవాతముతో పడకబట్టిన ఒకనిని ప్రభువు ఉన్న ఇంటి పైకప్పు విప్పి మంచముతో సహా ప్రభువు మధ్యన దింపుతారు. పక్షవాతము గలవానికి కాళ్లు, చేతులు బాగవ్వాలి. ముందుగా యేసుప్రభువు ఆ మంచములో పడియున్నవాన్ని లేచి నడవమని అనలేదు. నీ పాపములు క్షమింపబడియున్నవి అన్నాడు. కాళ్ల చేతులు కావలసిన వానికి పాపానికిగల సంబంధమేమి? అవును పాపానికి రోగానికి సంబంధముంది. కావున నీలో పాపముంటే దేవుని సన్నిధిలో ఉండి పరిశుద్ధత పొందాలి. అవినీతిపరులంతా నీతిమంతులుగా మారిపోవాలి. నీలో పరిశుద్ధత ఉంటే దేవుడు నీకు అద్భుతములు చేస్తాడు.

రేపు యెహోవా అద్భుతకార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడని యెహోషువ జనులకు ఆజ్ఞ ఇచ్చాడు. అక్కడ జరుగబోయే అద్భుతమేమిటంటే ఇశ్రాయేలీయులు యొర్దాను నది దాటాలి. వారికి యొర్దాను ఎదురైంది. వారు ఐగుప్తు నుండి బోట్లు ఏమీ తెచ్చుకోలేదు. మరి వారు ఆ యొర్దాను ఎలా దాటాలి? వారందరు తమ్మును తాము పరిశుద్ధపరచుకొని దేవుడైన యెహోవాకు మొఱ్ఱపెట్టారు. అప్పుడు జరిగిన అద్భుతమే యొర్దాను నీళ్లు ఇరుప్రక్కల రాశిగా నిలిచిపోవడము.

'జీవముగల దేవుడు మీమధ్య నున్నాడనియు, ఆయన నిశ్చయముగా మీ యెదుటనుండి కనానీయులను హిత్తీయులను హివ్వీయులను పెరిజ్జీయులను గెర్గేషీయులను అమోరీయులను యెబూసీయులను వెళ్లగొట్టుననియు దీనివలన మీరు తెలిసికొందురు. కాబట్టి ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని ఇశ్రాయేలీయుల గోత్రములలోనుండి పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచుకొనుడి. సర్వలోక నాధుడగు యెహోవా నిబంధన మందసమును మోయు యాజకుల అరకాళ్లు యొర్దాను నీళ్లను ముట్టగానే యొర్దాను నీళ్లు, అనగా ఎగువనుండి పారు నీళ్లు ఆపబడి యేకరాశిగా నిలుచును. కోత కాలమంతయు యొర్దాను దాని గట్లన్నిటిమీద పొర్లిపారును; నిబంధన మందసమును మోయు యాజకులు జనులకు ముందు వెళ్లగా యొర్దానును దాటుటకై జనులు తమ గుడారములలోనుండి బయలుదేరిరి. అప్పుడు ఆ మందసమును మోయువారు యొర్దానులో దిగిన తరువాత మందసమును మోయు యాజకుల కాళ్లు నీటి అంచున మునకగగానే పైనుండి పారు నీళ్లు బహు దూరమున సారెతానునొద్దనున్న ఆదామను పురమునకు దగ్గర ఏకరాశిగా నిలిచెను. లవణ సముద్రమను అరాబా సముద్రమునకు పారునవి బొత్తిగా ఆపబడెను. జనులు యెరికోయెదుటను దాటగా యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దానుమధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి. జనులందరు యొర్దానును దాటుట తుదముట్టువరకు ఇశ్రాయేలీయులందరు ఆరిన నేలమీద దాటుచు వచ్చిరి' – యెహోషువ 3:11-17. నిబంధన మందసము మోసే యాజకులు పవిత్రమైన, పరిశుద్ధమైన ప్రవర్తన కలిగి ప్రజలకు ముందు నడవాలి. ప్రజలు వారి వెనుక నడవాలి. కావున యాజకులకు పవిత్రత చాలా అవసరము. నేటి కాలానికి పోల్చితే మందసమనగా దేవుని సేవ. మందసము మోసే యాజకుల అరికాళు ్ల యొర్దానును తాకగానే యొర్దాను పాయలుగా విడిపోయింది. ఆరిన నేలను ఇశ్రాయేలీయులు నడిచిపోయారు. అందుకే చాలామంది 'సిస్టర్ మా ఇంటికి రండి' అని నన్ను పిలుస్తుంటారు. యథార్థముగా దేవుని సేవ చేసే ఏ భక్తులైనా మీ ఇంట్లో పాదాలు పెడితే అక్కడ దేవుడు అద్భుత కార్యాలు చేస్తాడు. రేపు నీకు దేవుని అద్భుతము జరగాలంటే ఈ రోజు నీ పాపాన్ని తొలగించుకోవాలి. నీ గుండెలో ఉన్న పాపము వదిలిపెట్టకుండా అద్భుతము జరగాలంటే జరగదు. అలాగాక నిన్ను నీవు పరిశుద్ధ పరచుకొన్నప్పుడు నీ గృహములో, సంఘములో, సమాజములో అద్భుతములు జరుగుతూనే ఉంటాయి.

Download **CHRISTAVANAADU**
App @ PlayStore

## 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు దంపతుల ఆధ్వర్యంలో

# క్యాంపస్ క్రిస్మస్

విశాఖపట్నం

'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' అధినేత బిషప్ ఎం.మోహనరావు దంపతులు వాడుకగా ప్రతీయేటా డిసెంబర్ 22న తమ క్యాంపస్‌లో క్రిస్మస్‌ను జరుపుతారు. ఈ యేడాదీ అదే రీతిన ఘనంగా జరిపారు. ముఖ్య ప్రసంగం బిషప్ ఎం.ఎ.పాల్ చేసారు. విశాఖ విజయనగరం పరిసరప్రాంతాలనుంచి సేవకులు హాజరయ్యారు. 'షాలోం' స్కూలు పిల్లలు వారి తల్లి దండ్రులుతోసహా హాజరై క్రిస్మస్ ఆనందాన్ని అనుభవించారు. స్కిట్లను ప్రదర్శించి యేసు గొప్పదనాన్ని వారికి అర్థమయ్యేట్లు చేసారు నిర్వాహకులు.



క్రిస్మస్ సందేశమిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్

స్థానిక పెద్దలు పాల్గొని ఈ వేడుకలో ప్రతీయేటా బిషప్ ఎం.మోహనరావు చేస్తున్న సేవల్ని గుర్తుచేసారు. స్థానిక నాయకులు వెంకటప్పలనాయుడు యేసు ప్రభువు మహిమల్ని కొనియాడారు. అందర్నీ చల్లగా చూడాలనీ వేడుకున్నారాయన. కార్యక్రమానతరం పాల్గొన్న సేవకులకు, తమ ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న షాలోం స్కూలు అధ్యాపకులకు, స్టాఫ్‌కు నూతన వస్త్రాలు బహుకరించారు. భోజన సదుపాయాలను ఏర్పాటు చేసారు. విపరీతమైన చలి ఉన్నా పాల్గొని ఆనందించారందరు. పాల్గొన్నవారిలో చినముషిడివాడకు చెందిన స్పర్జన్ తదితరులున్నారు.



శుభాకాంక్షలందిస్తున్న వెంకటప్పలనాయుడు



బిషప్ ఎం.మోహనరావు



టీచర్లతోబాటు కేక్ కట్ చేస్తున్న బిషప్ ఎం.మోహనరావు శ్రీమతి రాజ్యం


# ఆంధ్ర సెంటినరి బాప్టిస్ట్ చర్చ్

యలమంచిలి, విశాఖ జిల్లా.

2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు





రెవ.కిరణ్‌చంద్ర ప్రసాద్
పాస్టర్



టి.డి.ఎస్.కుమార్
ప్రెసిడెంట్



జి.డి.రాజశేఖర్
సెక్రటరీ



సి.హెచ్.రమేష్ బాబు
ట్రెజరర్


'క్రైస్తవనాడు' పేపరుకు గత 13 ఏండ్లగా ప్రార్థనాసహకారాలందిస్తున్న అందరికీ మా కృతజ్ఞతలు. మీ కుటుంబాల కోసం మీ సంస్థల కోసం మా అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని మరోసారి మీకిలా తెలుపుతున్నాం – ఎడిటర్.


2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు



పాస్టర్ & ప్రెసిడెంట్
రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్



సెక్రటరీ : 'సంఘమిత్ర'
డా.ఆర్.ఎస్.జాన్



ట్రెజరర్
ఎం.ఎ.నాయుడు

– సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పెద్దలు మరియు విశ్వాసులు
విజయనగరం


విశాఖపట్నం

## క్రమం తప్పని..

# కిరణ్ కృష్ణ వారి క్రిస్మస్ పండుగ!

విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రాలు దాటిన రియల్‌ఎస్టేట్ సంస్థ 'కిరణ్ కృష్ణ'. రియల్ ఎస్టేట్ రంగంలో అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన సంస్థగా మన్ననలందుకుందీ సంస్థ. వ్యవస్థాపకులు వి.కృష్ణప్రసాద్ ఆధ్యాత్మిక చింతన కలవారు. బీదలను కనికరించువారు. అవసరార్థులకు అనేక రకాల సహాయసహకారాలందిస్తారన్న పేరు పొందినవారు. వారు ప్రతి యేటా తమ నివాసంలో క్రిస్మస్ పండుగను అత్యంత వేడుకగా జరుపుటపరిపాటి.

క్రిస్మస్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తూ పూజలుగావిస్తారు. తదనంతరం బీదలకు వస్త్రాలు, దుప్పట్లు, భోజన పొట్లాలు, కానుకలూ అందిస్తారు.









చీరలు బహకరిస్తున్న కిరణ్‌కృష్ణ సంస్థాధినేత వల్లభనేని కృష్ణప్రసాద్, వారి కుమారుడు అవినాష్, అల్లుడు జగదీష్‌బాబు, వినోద్, స్టాఫ్, తదితరులు

అదీ ఆయన స్వహస్తాలతో! కార్యక్రమంలో కుటుంబీకులు, కుమారుడు అవినాష్, అల్లుడు జగదీష్‌బాబు, వారి అన్నయ్య కుమారుడు వినోద్, స్టాఫ్ సహితం పాల్గొని అందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఆదరిస్తుంటారు.

సంస్థ చైర్మన్ వి.కృష్ణ ప్రసాద్ క్రైస్తవేతరులైనా.. బైబిల్లో చెప్పబడిన వచనాలు ఆచరణలో కనిపింపజేయుట చూసిన క్రైస్తవులకు ఆశ్చర్యం కలిగించక మానదు. అందుకో రెండు సంఘటనలు ఇలా ఉన్నాయి.. వారందించిన సహాయాన్నిబట్టి ఓ పెద్దావిడ ఆయనకు పాదాభివందనం చేయబోతే వారించారు. నాకు కాదమ్మా మీకు ఇలా సహకరించేందుకు కారణం ఆయనే. ఆయనకే నమస్కరించాలమ్మా అన్నారు. మరొకామె ఆయనతో అయ్యా మీ సహాయం వల్ల నా రోగం కాస్త తగ్గిందంటే.. అది ప్రభువుకే సాధ్యమమ్మా ఆయనకే ప్రార్థించండనీ అన్నారు. **"బీదలను కనికరించేవారు యెహోవాకు అప్పిచ్చువారని"** బైబిల్లో రాయబడిందాన్నిబట్టి చూస్తే కిరణ్ కృష్ణ సంస్థ చైర్మన్ కృష్ణప్రసాద్‌గారు ఎంత ధన్యులండీ అన్న సాక్ష్యాన్ని ఆయన క్రైస్తవులయొద్ద నుంచీ పొందుతున్నారు.

క్రైస్తవేతరులైనా క్రీస్తుని మహిమపరుస్తూ ప్రతీయేటా క్రిస్మస్ పండుగను వేడుకలా జరిపిస్తున్న సంస్థ గురించి, వారి కుటుంబాలను గురించి ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రార్థిస్తారు కదూ!



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.